సినాదం
నిఖార్సైన జర్నలిజం
Smart Edition
శనివారం, ఏప్రిల్ 6, 2024
4 PM

# నువ్వొక్కడివే మేధావివా?

**షాకింగ్ న్యూస్ చెప్పిన ఉత్తమ్.. అదే జరిగితే..**



హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి షాకింగ్ న్యూస్ ఒకటి చెప్పారు. అదే జరిగితే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతమవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటారా? త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడించారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. నిన్న కరీంనగర్ లో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు.

ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పడరని ఉత్తమ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా?' అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఎడా పన్నావ్ అని ప్రశ్నించారు. 'మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసు' అని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఈ 39 మందిలో ఒకరు మరణించగా.. మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే కేసీఆర్ కుటుంబం మినహా దాదాపు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టే. అయితే ఉత్తమ్ మాటల్లో నిజమెంతుందనేది తెలియాల్సి ఉంది.

# ఎవరిని వదిలేది లేదు

**ఫోన్ ట్యాపింగ్‌పై మంత్రి జూపల్లి షాకింగ్ కామెంట్స్**

## ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు



- నా ఫోన్, పొంగులేటి ఫోన్లు ట్యాప్ అయ్యాయి.
- కేసీఆర్ చవట, దద్దమ్మ కాకపోతే ధనిక రాష్ట్రాన్ని ఎలా లక్షల కోట్ల అప్పులు చేశారు?
- ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదు?
- కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోపల పాతి పెట్టాలంటూ ఆగ్రహం
- "గద్దలాగా వాలుతాం అన్న నీవూ నీ కుటుంబం ఇప్పటికే గద్దల్లాగా తినేశారు..
- మిషన్ భగీరథలో వేల కోట్ల కుంభకోణం.!
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా జూపల్లి ఫైర్

హైదరాబాద్, ఏప్రిల్ 6: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతున్న సంగతి తెలిసిందే. తమ ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయంటూ ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులు మొరపెట్టుకున్నారు. ఇప్పుడు తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తన ఫోన్‌తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు వెల్లడించారు. "గతంలో నా ఫోన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు ట్యాప్ అయ్యాయి. నా ఫోన్ నుండి పొంగులేటికి ఫోన్ వెళ్లినట్లు, మాట్లాడినట్లు జరిగింది. దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేశాము. మా దగ్గర ఉన్న ఆధారాలు దర్యాప్తు అధికారులకు ఇచ్చాము. ఫోన్‌లు ట్యాప్ చేశారు అనే దానికి ఇది ఉదాహరణ. ఈ అంశంలో ఎవరిని వదిలేది లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.

### కేసీఆర్‌పై విమర్శలు

అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా జూపల్లి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం నాలుగు నెలలు అయిందని.. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కేసీఆర్ చవట, దద్దమ్మ కాకపోతే ధనిక రాష్ట్రాన్ని ఎలా లక్షల కోట్ల అప్పులు చేశారని ప్రశ్నించారు. 2014 నుంచి మొన్నటి వరకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. నాలుగు వేల పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఇవ్వబోతున్నామని వెల్లడించారు. తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహనికి వెయ్యి గజాల లోపల పాతి పెట్టాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టంపై మాట్లాడుతున్న కేసీఆర్ ఆనాడు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. గతంలో కాంగ్రెస్ పంట నష్టం ఇచ్చిందని..కరువు వచ్చిన రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. "గద్దలాగా వాలుతాం అన్న నీవూ నీ కుటుంభం ఇప్పటికే గద్దల్లాగా తినేశారు. గతంలో కుర్చీ వేసుకొని చేయిస్తా అని చాల హామీలు ఇచ్చావ్. మళ్లీ కొత్తగా అదే పాట పడుతున్నావ్. పదేళ్లు సీఎంగా పని చేసిన నువ్వు పాలమూరుకు ఎమ్ చేసావో చెప్పు . మిషన్ భగీరథలో వేల కోట్ల కుంభకోణం జరిగింది" అని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు.



# కేసీఆర్ ఎర్రటి ఎండలో.. రేవంత్‌రెడ్డి ఏమో ..!



02

**రాజన్న సిరిసిల్ల జిల్లా:** మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపెట్టి గెలిచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం నాడు రైతు దీక్షకు బీఆర్ఎస్ పిలుపుచ్చింది. ఈ దీక్షలో కేటీఆర్ పాల్గొని మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం దున్న పోతుతో సమానమని ఎద్దేవా చేశారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వమని అడిగితే ఎలక్షన్ కోడ్ ఉందని అంటున్నారన్నారు. చిత్త శుద్ధి ఉంటే ఎలక్షన్ కమిషన్‌కు లెటర్ రాయాలని.. తాము కూడా ఉత్తరం ఇస్తామని చెప్పారు

# మరోసారి మోసం..

**ధ్వజమెత్తిన మందకృష్ణ మాదిగ**



హైదరాబాద్ : తెలంగాణలో మరోసారి మాదిగలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందంటూ ఎమ్మార్పీస్ అధినేత మందకృష్ణ మాదిగ ధ్వజమెత్తారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ నారాయణ శ్రీ గణేశ్‌కు కేటాయించడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

02

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్



**ఢిల్లీ, ఏప్రిల్ 6:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీ గణేష్ పేరును కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా అనౌన్స్ చేసింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కే.సీ వేణుగోపాల్ ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు.

02

# జైలుకు పోతే పోతా..

**ఎర్రబెల్లి దయాకర్ రావు**

02

**పాలకుర్తి :** పాలకుర్తి రైతు దీక్ష కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై కుట్రలు చేస్తుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికించి జైలుకు పంపే ప్రయత్నం చేస్తున్నారు. తాను జైలుకు పోతే పోతా.. కానీ పార్టీని మారే ప్రసక్తే లేదని ఎర్రబెల్లి తేల్చిచెప్పారు. హామీల అమలు అడిగితే కేసులతో భయపెడుతున్నారని మండిపడ్డారు




గతంలో రైతుల కోసం మూడు సార్లు పోలీసులతో దెబ్బలు తిన్నాను. జైలుకు పోయాను అని ఆయన గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదు. పదవుల కోసం పార్టీలు మారిన వ్యక్తి.. నాలుగు సార్లు చిత్తుచిత్తుగా ఓడిన కడియం శ్రీహరి తనపై విమర్శలు చేయడం సరికాదు. తన 40 ఏండ్ల రాజకీయ అనుభవంతో చెబుతున్నా.. కడియం కావ్య చిత్తుచిత్తుగా ఓడబోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచన చేస్తున్నామని ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

# కాంగ్రెస్ మెడలు వంచి..

**ఎన్నికల హామీలు అమలు చేయిస్తాం : హరీశ్‌రావు**


సంగారెడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి.. ఎన్నికల హామీలు అమలు చేయిస్తామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఊపు తగ్గింది. అరచేతిలో వైకుంఠం చూపించి హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేసే పరిస్థితి లేదు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ మోసం చేశారు.

02



**నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ సభ.**

# ఏర్పాట్లు ఏ రేంజ్‌లో ..



హైదరాబాద్: నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ బహిరంగ సభ జరిగింది. జన జాతర సభకు తరలి రావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సభకు చీఫ్ గెస్ట్‌గా రాహుల్ గాంధీ రాను న్నారు. కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను రాహుల్ తెలుగులో విడుదల చేయను న్నారు. తెలంగాణకు సంబంధించిన 23 అంశాలను ఏఐసీసీ మేనిఫెస్టోలో చేర్చిం ది. మేడారం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పిస్తా మని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది.

02

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్

ఢిల్లీ, ఏప్రిల్ 6: సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీ గణేష్ పేరును కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా అనౌన్స్ చేసింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కే.సీ వేణుగోపాల్ ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు. గణేష్ ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కంటోన్మెంట్ అభ్యర్థిపై అనేక చర్చల అనంతరం చివరకు గణేష్ పేరునే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే.

కాగా.. బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే ల్యాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అక్కడ ఉపఎన్నిక (%దీ జుశ్రీవ్షిఱశీఅ%) అనివార్యమైంది. మే 13న కంటోన్మెంట్




ఉపఎన్నిక జరుగనుంది. ఎన్నికలకు సర్వం సిద్ధమవుతున్న తరుణంలో ఆయా పార్టీలు కంటోన్మెంట్‌లో పోటీ చేయబోయే అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీ కూడా ఈసారి కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం సాధించాలని ఉద్దేశంతోనే ముందుకు సాగుతోంది. కంటోన్మెంట్‌లో పోటీ చేయబోయే అభ్యర్థి ఎంపికపై దృష్టి పెట్టి కాంగ్రెస్.. శ్రీ గణేష్ పేరును అధికారికంగా ప్రకటించింది. కంటోన్మెంట్ కోసం కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు (%జశీఅస్త్రతీవం ర్‌తీఛ్‌వస్త్రఱర ాబఅఱశ్రీ ఖుఅబస్త్రబశ్రీబ%) నాలుగు సార్లు సర్వేలు చేయగా.. కంటోన్మెంట్‌లో అరవ మాల సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. శ్రీ గణేష్ అరవ మాల సామాజికవర్గం కావడంతో హస్తం నేతలు అతడి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే లేనందున కంటోన్మెంట్ ఉపఎన్నికను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది



## పాన్ ఇండియా హీరోతో.. రెండోసారి

టాలీవుడ్ స్టార్ యాంకర్ శ్రీముఖి బంపర్ ఆఫర్ కొట్టేసిందని టాక్. తాజాగా ఆమె మరో క్రేజీ ఆఫర్ కొట్టేసిందని వార్తలొస్తున్నాయి. పాన్ ఇండియా హీరో సినిమాలో అవకాశం దక్కించుకుందని ప్రస్తుతం టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. అల్లు అర్జున్ – అట్లీ కాంబోలో పాన్ ఇండియా సినిమా తెరకెక్కనుందని, బన్నీ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న అధికారికంగా ప్రకటన వస్తుందని ప్రచారం జరుగుతుంది. ఈ పాజెక్ట్‌లో శ్రీముఖి నటించనున్నట్లు సమాచారం. ఇందులో బన్నీకి చెల్లెలిగా ఆమె కనిపించనుందని టాక్. ఇప్పటికే వీరిద్దరూ త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ‘జులాయి’లో నటించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వెండితెరపై కనిపించనున్నారని ప్రచారం గట్టిగా జరుగుతోంది.

# టిప్పర్ బోల్తా..

## మట్టి మీదపడి ఇద్దరు యువతులు, ఓ యువకుడు మృతి

**హుజూరాబాద్:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ బోర్నపల్లి వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో అటుగా వస్తున్న బైక్‌పై ఆ మట్టి పడటంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జేసీబీ సహాయంలో మట్టిని తొలగించి మృతదేహాలను వెలికితీశారు. మృతులను బోర్నపల్లికి చెందిన వర్ష (15), గంట విజయ్ (17), గంట సింధూజ (18)గా గుర్తించారు. గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొని తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. టిప్పర్ లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్టు తెలిపారు.

## నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ సభ.. ఏర్పాట్లు ఏ రేంజ్‌లో ..

హైదరాబాద్: నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ బహిరంగ సభ జరిగింది. జన జాతర సభకు తరలి రావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సభకు చీఫ్ గెస్ట్‌గా రాహుల్ గాంధీ రాను న్నారు. కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను రాహుల్ తెలుగులో విడుదల చేయను న్నారు. తెలంగాణకు సంబంధించిన 23 అంశాలను ఏఐసీసీ మేనిఫెస్టోలో చేర్చిం ది. మేడారం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తా మని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కాజిపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశంతో పాటు విభజన సమయంలో ఏపీలో కలిపిన 5 మండలాలను తెలంగాణలో కలుపుతాం.. హైదరాబాద్‌లో నీతి అయోగ్ ప్రాంతీయ కార్యాలయానికి హామీ ఇవ్వడం జరిగింది. వంద రోజుల్లో కాంగ్రెస్ సాధించిన విజయాలను ప్రజలకు రేవంత్ వివరించనున్నారు.



తుక్కుగూడ సభ కోసం టీపీసీసీ భారీ ఏర్పాట్లు చేసింది. 60 ఎకరాల్లో సభాస్థలాన్ని ఏర్పాటు చేసింది. 300 ఎకరాల్లో పార్కింగ్ కోసం ఏర్పాట్లు జరిగాయి. సభలో మూడు వేదికలను ఏర్పాటు చేశారు. ప్రధాన వేదికపై రాహుల్, ప్రియాంక, రేవంత్, మంత్రులు ఉండనున్నారు. మరో వేదికపై ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ముఖ్య నేతలు.. ఇక మూడో వేదికను సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ప్రధాన వేదిక నుంచి జనాల మధ్యలోకి 200 మీటర్ల ప్రత్యేక ర్యాంప్‌ను నిర్మించారు. ర్యాంప్‌పై జనాల మధ్యలోకి వచ్చి రాహుల్ గాంధీ అభివాదం చేయనున్నారు. మహిళల కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. పది లక్షల మంది వస్తారని హస్తం నేతలు అంటున్నారు. ఎండాకాలం కావడంతో నీళ్ళు, మజ్జిగ ప్యాకెట్ల కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు.

### ముస్లిం లీగ్ ఐడియాలజీ తరహాలో

## కాంగ్రెస్ మ్యానిఫెస్టో: ప్రధాని మోదీ

**షహరాన్‌పుర్:** నేటి భారత్‌కు కావాల్సిన ఆశలు, ఆశయాలకు దూరంగా ప్రతిపక్ష పార్టీ ఉందని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ముస్లిం లీగ్ భావజాలాన్ని పోలి ఉన్నదని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ తొలిసారి కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై స్పందించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో స్వాతంత్రోద్యమం నాటి ముస్లిం లీగ్ ఆనవాళ్లు ఉన్నాయని, కొంత భాగం లెఫ్టిస్ట్ భావజాలం నిండి ఉన్నట్లు ప్రధాని ఆరోపించారు. యూపీలోని షహరాన్‌పుర్‌లో జరిగిన ఎన్నికల సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. దేశ స్వతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీ కథ కొన్ని దశాబ్ధాల క్రితమే ముగిసిందని ప్రజలు అనుకుంటున్నారని మోదీ తెలిపారు. ఆశలు, ఆశయాలు లేని కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోతో దేశాన్ని ముందుకు నడిపించలేదన్నారు. జాతీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ వద్ద ప్రణాళికలు లేవని, దేశ ప్రగతి పట్ల విజన్ కూడా లేదని మోదీ అన్నారు.



# కాంగ్రెస్ మెడలు వంచి..

సంగారెడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి.. ఎన్నికల హామీలు అమలు చేయిస్తామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఊపు తగ్గింది. అరచేతిలో వైకుంఠం చూపించి హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేసే పరిస్థితి లేదు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ మోసం చేశారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుంటున్నారు. వంద రోజుల తర్వాతే కోడ్ వచ్చింది. రూ. 2 లక్షల రుణమాఫీ, వడ్లకు, మక్కలకు రూ. 500 బోనస్, రూ. 4 వేల ఫించన్, రైతుబంధు రూ.15 వేలు, మహిళలకు రూ. 2500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం, రూ. 4 వేల నిరుద్యోగ భృతి, ఆడపిల్లలకు ఉచిత స్కూటీ అందినవాళ్లే కాంగ్రెస్‌కు ఓటేయండి, అందనివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటేయండి అని హరీశ్‌రావు సూచించారు.

ప్రశ్నించే గొంతును గెలిపించండి.. వీటిపై అసెంబ్లీలో ప్రశ్నించాలంటే బీఆర్ఎస్‌కు బలమివ్వాలి. ప్రశ్నించే గొంతును గెలిపించండి. ఎంపీ ఎన్నికల్లో మోసపోతే ఐదేళ్లు ప్రజల ముఖం చూడరు. తెలంగాణ అభివృద్ధి కోసం కష్టపడిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించండి. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, పథకాలను అడ్డుకుంటున్నారు. నీళ్లు రావడం లేదు, కేసీఆర్ కిట్ అందడం లేదు. అన్ని వర్గాలను కాంగ్రెస్ కష్టాలపాలు చేసింది. బీఆర్ఎస్‌కు ద్రోహం చేసి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన బీబీ పాటిల్‌ను ఓడగొట్టాలి. డబ్బులకు, పదవులకు ఆశపడేవాళ్లు మాత్రమే పార్టీలు మారుతున్నారు. ఉద్యమకారులను కాంగ్రెస్ కొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే.. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. దేవుడితో పేరుతో రాజకీయాలు చేయడం కాదు, చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి. జహీరాబాద్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి అనిల్ కుమార్‌ను గెలిపించాలి. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనిల్‌ను గెలిపించుకోవడం మన బాధ్యత. కార్యకర్తలు భయపడాల్సిన పనిలేదు. అవసరమైతే మా ప్రాణాలను అడ్డుపెట్టి కాపాడుకుంటాం. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పడిపోతున్నాయి. తెలంగాణలోనూ అదే జరుగుతుంది. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే. వడ్డీతో సహా బదులు తీర్చుకుంటాం అని హరీశ్‌రావు చెప్పారు



# మరోసారి మోసం..

హైదరాబాద్ : తెలంగాణలో మరోసారి మాదిగలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందంటూ ఎమ్మార్పీస్ అధినేత మందకృష్ణ మాదిగ ధ్వజమెత్తారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ నారాయణ శ్రీ గణేశ్‌కు కేటాయించడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమిళ మూలాలు ఉన్నటువంటి అరవమాల సామాజిక వర్గానికి చెందిన శ్రీ గణేశ్‌కు టికెట్ ఇవ్వడం సరికాదన్నారు. మొన్న ఎంపీ టికెట్లలో మాదిగ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా, కంటోన్మెంట్ టికెట్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా తమిళ మూలాలు ఉన్నటువంటి అరవ మాల సామాజిక వర్గానికి కేటాయించడాన్ని తప్పుబట్టారు మందకృష్ణ మాదిగ.

# జిల్లాలకు వర్ష సూచన..!



ఎండలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రాగల రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు కురుస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల్య, రాజన్న సిరిసిల్ల, కీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో రాత్రిళ్లు వేడిగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది.

ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో అక్కడక్కడ వేడి, తేమతో కూడిన పరిస్థితులుంటాయని చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో రాత్రిపూట వేడిగా ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వివరించింది

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం




**మెట్ పల్లి , ఏప్రిల్ 6, నినాదం ప్రతినిధి:** మండలంలోని చౌలమద్ది గ్రామంలోనీ వాగులో ఉదయం 9 గంటలకు గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. అయితే శుక్రవారం కూడా. అకడే ఒక మృత దేహం లభ్యమైనట్లు సమాచారం, ఆ మృతదేహం పోస్ట్ మార్టం కాకముందే మరో మృత దేహం ఈరోజు లభ్యం కావడంతో ఎవరైనా హత్య చేసి వాగులో పడేశారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే చౌలమద్ది గ్రామం నుండి మారుతి నగర్ వెళ్లడానికి బయ్పస్ రోడ్డు లో. వాగు ఉండడంతో వాగు బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నారు. అక్కడ పనిచేస్తున్న లేబర్ లే అన్నట్టు సమాచారం. కాంట్రాక్టర్ మైనర్ పిల్లలను తీసుకువచ్చి పనులు చేయించడంతో నీటి నిలువ ఎక్కువగా ఆగడంతో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోయార,ఎవరైనా హత్యచేసి కాలువలో పడేశారని పలువురు గుసగుసలాడుతున్నారు.

# బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నినాదం ఆర్మూర్** ,నియోజవర్గం అంకాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పార్టీ జెండాను ఎగరవేసి కార్యకర్తలతో టిఫిన్ బైటక్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ప్రతి బూతులో టిఫిన్ బైటక్ నిర్వహించాలని పార్టీ అదేశాలతో కార్యక్రమం నిర్విస్తున్నట్లు తెలిపారు కార్యకర్తల కృషితో రెండు సీట్లతో మొదలుపెట్టిన పార్టీ 400 సీట్లకు చేరువలో ఉండడం కేవలం బిజెపి కార్యకర్తల కృషి బిజెపి అంటే హిందువుల పార్టీ అని కాదు భారతదేశ ఐక్యమత్యాన్ని తెలిపి పార్టీ అని ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బిజెపి అని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా 400 సీట్లు సాధించి చరిత్ర సృష్టించడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, ఆర్మూర్ మండల అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, రాజేందర్, నరేశ్ చారి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి




**ఆర్మూర్, ఏప్రిల్ 6( నినాదం న్యూస్)** ఆర్మూర్, ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వరికి క్వింటాలుకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలి వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం క్రింద 25 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ ప్లకార్డులతో నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జడ్పీటీసీ యువ నాయకులు బాజిరెడ్డి జగన్,బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు సిర్పరాజు, వివిధ మండలాల నుండి జెడ్పీటీసీ , ఎంపిపి, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, ముఖ్యంగా రైతు సోదరులు, టిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలనకంటే కుట్రలు కుతంతాలకే సీఎం ప్రాధాన్యం.. జగదీశ్‌రెడ్డి ఫైర్

పాలనకంటే కుట్రలు, కుతంత్రాలకే సీఎం రేవంత్ ప్రాధాన్యం ఇస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుదీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాళేశ్వరంపై చిల్లర ప్రేలాపనలు చేయడమే ఇందుకు అద్దంపడుతుందని ఆయన విరుచుకుపడ్డారు. పంట నష్టంపై సీఎంతో సహా ఏ ఒక్కరూ ఎందుకు పెదవి విప్పడం లేదని ఆయన నిలదీశారు. జరుగుతున్న ఘోరకలిని చూసి ఆత్మస్థయిర్యం దెబ్బతిన్న రైతాంగాన్ని పరామర్శించేందుకు మండుటెండలను ఖాతరు చేయకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పొలంబాట పట్టారన్నారు. ఇవేమీ పట్టని ముఖ్యమంత్రితో సహా అధికార పార్టీ యంత్రాంగం మొత్తం క్రికెట్ మోజులో నిమగ్నమయ్యారని ఆయన విమర్శించారు.



ప్రభుత్వ ద్రోహంతోటే తెలంగాణలో పంటలు నాశనమయ్యాయని ఆరోపించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు గజదొంగల్లా దోపిడీకి పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. కాంట్రాక్టర్లను, రైస్ మిల్లర్లను బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడడమే ఇందుకు నిదర్శనమన్నారు. రేవంత్ ఢిల్లీ బాస్‌ల చుట్టూ తిరగడమే సరిపోతుందన్నారు. ఇక్కడ వసూలు చేసిన దోపిడీ సొత్తును ఢిల్లీ పెద్దలకు కప్పం కట్టేందుకే రేవంత్ రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన రుణమాఫీ, రూ.500 బోనస్ ఏమయ్యాయని ఆయన నిలదీశారు. ఎన్నికల కోడ్‌ను అడ్డుపెట్టకొని రుణమాఫీ, రూ.500 బోనస్ ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రైతులపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎన్నికల సంఘం అనుమతితో రుణమాఫీ, బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం అనుమతి కోరుతూ రేవంత్ ఎన్నికల సంఘానికి లేఖ రాసేటట్లయితే అందుకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ లేఖ రాస్తుందన్నారు.